- ఫాస్టాగ్ కేవైసీ అప్‌డేట్ గడువు పొడిగింపు
- ప్రాసెస్డ్ ఫుడ్‌తో 30కి పైగా రోగాలు!
- పండ్ల వాసనతో క్యాన్సర్ దూరం!
- నూతన పెన్షన్ విధానంపై మే 1న సమ్మె
- ఇజ్రాయెల్ దాడిలో 100 మందికిపైగా మృతి

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




బ్లడ్ బ్యాంకుల్లో అధిక చార్జీలపై చర్యలు!

ధరల జాబితా విడుదల చేసిన డీసీఏ

› 11


శుక్రవారం FRIDAY 1.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 246 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి


శుక్రవారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 6-23. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పూర్తి. నక్షత్రం: స్వాతి పగలు 12-48, తదుపరి విశాఖ. వర్జ్యం: సాయంత్రం 6-52 నుంచి రాత్రి 8-35 వరకు. రాహుకాలం: ఉదయం 11-00 నుంచి పగలు 12-28 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-56 నుంచి ఉదయం 9-43 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-51 నుంచి పగలు 1-39 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-12 నుంచి మర్నాడు ఉదయం 6-56 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





కాళేశ్వరం నీటిని వదలాలని, ఎండుతున్న తమ పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద రైతుల ఆందోళన

# చలో కాళేశ్వరం

- నేడు మేడిగడ్డకు బీఆర్‌ఎస్ బృందం
- నిపుణులు, మీడియా ప్రతినిధులూ రాక
- ప్రభుత్వ ఆరోపణల నిగ్గు తేల్చడమే లక్ష్యం
- బరాజ్‌ల చెంతే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- మరోవైపు కాళేశ్వరం నీళ్లివ్వాలని ఆందోళన
- పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన

*కాళేశ్వరం నిజం. దానికింద నిండిన చెరువులు, పెరిగిన భూగర్భజలాలు నిజం. వాటి కింద విస్తారంగా సాగైన పంటలు నిజం. తెలంగాణను దేశంలోనే ధాన్యాగారంగా నిలబెట్టిన జలభాండం కాళేశ్వరం.. ముమ్మాటికీ ఇది నిజం!*

› 2

కేసీఆర్‌పై కక్షనో, కాళేశ్వరం మీద కోపమో తెలీదుగానీ ప్రాజెక్టును ప్రశ్నార్థకంలో పడేసి.. లక్షల ఎకరాలను పడావులోకి నెడుతున్నది కాంగ్రెస్ సర్కార్. రాజకీయ ప్రయోజనాల కోసం రైతును బలిపెడుతున్నట్టే కనిపిస్తున్నది. ఈ దశలో కుట్రల విచ్చుకత్తుల మీద యాత్ర చేపట్టింది బీఆర్‌ఎస్. కాళేశ్వరం ఒడిలో నిలబడి నీళ్లు-నిజాలను తెలంగాణ ప్రజల ముందుంచనున్నది. నిందలను ఎండగట్టి.. ఎండుతున్న పొలాలకు నీళ్లెందుకు ఇవ్వరని నిలదీయనున్నది.

కాంగ్రెస్ పోటీ యాత్ర

# యాత్ర కాదు.. చరిత్ర చూడు

- పాలమూరు-రంగారెడ్డి 70 ఏండ్ల తండ్లాట కాంగ్రెస్ వల్లే
- స్వరాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోనే జలహక్కులకు మోక్షం
- ఇప్పుడు ప్రాజెక్టులపై పోటీ యాత్రలతో హస్తం పార్టీ సుద్దులు

వినేవాడు ఉంటే.. అబద్ధాలను గుదిగుచ్చి దండలా మెడలో ఎంచక్కా వేయొచ్చు, చెవిలో పూలు పెట్టేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అదే. కాళేశ్వరంపై అసత్యప్రచారం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకొనేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్.. ఇప్పుడు మరో డ్రామాకు తెరలేపింది. నిజాల్ని చాటేందుకు బీఆర్‌ఎస్ మేడిగడ్డ పర్యటనకు వెళ్తుంటే.. దాన్నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు పాలమూరు యాత్ర అంటూ కొత్త నాటానికి తెరతీసింది. › 10



## పాలమూరు పాలిట శిఖండి కాంగ్రెస్

- ఏ ముఖంతో ప్రాజెక్టు చూస్తరు?: నిరంజన్‌రెడ్డి
- పాలమూరుపై రివ్యూకు సిద్ధమా?: శ్రీనివాస్‌గౌడ్
- కాంగ్రెస్ నేతలు డ్రామాలాడొద్దు: లక్ష్మారెడ్డి › 10
- కాళేశ్వరంపై కుట్రల్ని ప్రజలకు వివరిస్తాం: కర్నె

# సై..రా.. సవాల్

నీ సిట్టింగ్ ఎంపీ స్థానం నుంచే పోటీ చేద్దాం

నాపై గెలిచి చూపించు ఇది నా చాలెంజ్

నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వస్తా..

ముఖ్యమంత్రి పదవికి నువ్వు రిజైన్ చేసి రా..





## రేవంత్.. మల్కాజిగిరి లోక్‌సభ బరిలో దిగుదాం.. దా..

## దమ్ముంటే ఎన్నికల్లో నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్

- కొడంగల్, జీహెచ్‌ఎంసీల్లో సవాల్ చేసి పరారైనవ్
- గెలుపోటములే ప్రాతిపదికైతే రాహుల్‌ను ఏమనాలె?
- నాది మేనేజ్‌మెంట్ కోటా అయితే రాహుల్, ప్రియాంక?
- నీది పేమెంట్ సీటు.. అందుకే ఢిల్లీకి కప్పం కడుతున్నవ్!
- అందుకే బిల్డర్లు, రియల్టర్లు, వ్యాపారుల నుంచి వసూళ్లు
- రేవంత్ ట్యాక్స్‌పై త్వరలో కాంట్రాక్టర్లు రోడ్లపైకి వస్తరు
- దివాళా తీసింది రాష్ట్ర ఖజానా కాదు.. కాంగ్రెస్ బుర్రలే
- మేడిగడ్డకు మరమ్మతు చేసి రైతులకు నీళ్లిచ్చేలా చూడాలి
- ఏ విచారణకైనా సిద్ధమే.. కక్షతో వ్యవహరిస్తే ఊరుకోం
- రేవంత్.. మగాడివైతే ఇచ్చిన హామీలను అమలు చెయ్
- రుణమాఫీ చెయ్.. మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వు
- రేవంత్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు దీటుగా స్పందించారు. మగాడివైతే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఒక్క సీటైనా గెలిచి చూపించాలన్న రేవంత్‌రెడ్డి సవాలుకు కేటీఆర్ ప్రతిసవాలు విసిరారు. 'ఎవరో ఎందుకు.. మనమిద్దరమే ముఖాముఖి తలపడదాం.. మల్కాజిగిరి నుంచే పోటీచేద్దాం.. రా..' అని సవాల్ చేశారు. ఎవరు గెలుస్తారో, ఎవరు ఓడిపోతారో మల్కాజిగిరి ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మేడిగడ్డకు శుక్రవారం తలపెట్టిన పర్యటనతోపాటు రాష్ట్ర రాజకీయాలు, ఎన్డీఎస్‌ఏ నివేదిక, బీజేపీ, కాంగ్రెస్ అవకాశవాద పొత్తులు సహా పలు అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కూడా ఎన్నికల్లో ఓడిపోయాడని, అప్పుడు ఆయన మగాడు కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొడంగల్‌లో గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ చేతిలోనే ఓడిపోయారని, › 3వ పేజీలో

> రేవంత్ మాట్లాడితే చాలు మేనేజ్‌మెంట్ కోటా అంటున్నడు. మరి రాహుల్, ప్రియాంక కూడా మేనేజ్‌మెంట్ కోటానా? రేవంత్‌రెడ్డిది పేమెంట్ కోటా. సీఎం పదవిని కొనుక్కున్న ఆయన పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం విచిత్రంగా ఉన్నది. పేమెంట్ కోటా సీఎం కనుకే ఢిల్లీకి కప్పం కడుతున్నడు. దందాలు చేయడం, బ్యాగులు మోయడం కాంగ్రెస్ నేతలకు అలవాటే. అందుకే బిల్డర్లు, రియల్టర్ల మీద పడ్డడు. రెండున్నర నెలలుగా నగరంలో భవనాల అనుమతులను నిలిపివేసి, వసూళ్ల పేరుతో బిల్డర్లను వేధిస్తున్నడు. రేవంత్ ట్యాక్స్‌పై త్వరలోనే బిల్డర్లు, కాంట్రాక్టర్లు రోడ్లపైకి వస్తరు. - కేటీఆర్




డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న సీఎం రేవంత్

# 11,062 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్

- విడుదల చేసిన రేవంత్
- ఈ నెల 4 నుంచి ఏప్రిల్ 3 వరకు దరఖాస్తులు
- సీబీటీ పద్ధతిలో ఎగ్జామ్స్
- జూన్ లేదా జూలైలో పరీక్షలు
- పోస్టుల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు

› 11

# 'మెగా' పేరు దగా తీరు!

## ఫీజు మినహాయింపుపై మాట మార్చిన కాంగ్రెస్

- దరఖాస్తు ఫీజు తీసుకోబోమంటూ మ్యానిఫెస్టోలో ప్రకటన
- తీరా డీఎస్సీ దరఖాస్తులకు ప్రాసెసింగ్, పరీక్ష ఫీజుల వసూలు
- రేవంత్ సర్కారు మోసంపై మండిపడుతున్న నిరుద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 29 (నమస్తే తెలంగాణ): అధికారంలోకి వచ్చేందుకు అలవిగాని హామీలిచ్చిన కాంగ్రెస్.. తీరా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగానే వాటిని పూర్తిగా విస్మరించింది. నిరుద్యోగులను అస్త్రంగా చేసుకొని రాజకీయాలు చేసి.. ఇప్పుడేమో వారిని దారుణంగా మోసం చేసింది. పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసే వారి నుంచి నయా పైసా ఫీజులు › 11వ పేజీలో

అడుగంటిన ఆశలు




భూగర్భ జలాలు అడుగంటాయి. నీళ్లు లేక బావులు ఇంకిపోతున్నాయి. ఈ దశలో కరీంనగర్ రూరల్ మండలం ముగ్దుంపూర్ శివారులోని మానేరువాగులో రైతు లచ్చయ్య బావి పూడిక తీసి, పంటలను కాపాడుకునేందుకు ఇలా భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. (ఫొటో: కరీంనగర్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్)



## ఇండ్లపై సోలార్ ప్లాంట్‌కు 78 వేల సబ్సిడీ

- 75 వేల కోట్లతో 'సూర్యఘర్'
- కోటి ఇండ్లకు ఉచిత విద్యుత్తు
- ఎరువులపై 24 వేల కోట్ల రాయితీ
- గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒక చిప్ తయారీ యూనిట్
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు


› 7



# కొత్త రేషన్‌కార్డులు ఎప్పుడో?

- ఆశగా ఎదురుచూస్తున్న అర్హులైన పేదలు
- ప్రభుత్వం నుంచి కొరవడిన స్పందన
- పథకాలకు ప్రామాణికంతోనే ఆందోళన
- త్వరగా కార్డులివ్వాలంటూ డిమాండ్
- 6.5 లక్షల కార్డులిచ్చిన బీఆర్‌ఎస్ సర్కారు
- సుమారు 21 లక్షల మందికి ప్రయోజనం



హైదరాబాద్, ఫిబ్రవరి 29(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల కోసం అర్హత కలిగిన కుటుంబాలకు ఎదురుచూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి తెల్లరేషన్‌కార్డును ప్రామాణికం చేసింది. దీంతో ఏ సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందాలన్నా కచ్చితంగా తెల్ల రేషన్‌కార్డు ఉండాల్సిందే. అధికారంలోకి వస్తే అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు ఇస్తామంటూ ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా కొత్త › 8వ పేజీలో



› 3

## హైదరాబాద్‌లో మన యాత్రి

- కమీషన్ రహిత ఆటోక్యాబ్ యాప్ నగరంలో ప్రారంభం
- టీ-హబ్ తోడ్పాటుతో ఏర్పాటు



› 11

## ప్రాణం తీసిన నిమిషం నిబంధన

- సమయానికి పరీక్షా కేంద్రం చేరుకోలేనని ఆందోళన
- సాత్నాల ప్రాజెక్టులో దూకి ఇంటర్ విద్యార్థి సూసైడ్

# పశువుల మేతకు పంట పొలాలు



- గోదావరి తీరంలో అడుగంటిన భూగర్భ జలం
- ఇప్పటికే సాగునీరు అందక రైతులు సతమతం
- వందల ఎకరాల్లో ఎండుతున్న పంటలు
- కండ్లముందే పశువులకు వదిలేస్తున్న దైన్యం

మహదేవపూర్, ఫిబ్రవరి 29: సాగుకు నీళ్లు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. లక్షలు వెచ్చించి సాగు చేస్తే నీళ్లు లేక పంటలు చేతికందే పరిస్థితి లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. చేసేది లేక పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దుస్థితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో చోటుచేసుకున్నది. మండలంలో సుమారు 2,700 ఎకరాల మిర్చి, 1,300 ఎకరాల వరిసాగు చేస్తున్నారు. ప్రాజెక్టుల నుంచి సాగునీరు అందక వందల ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. రోజురోజుకూ గోదావరి పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్ల నుంచి సరిపడా నీళ్లు రాలేని దుస్థితి నెలకొన్నది. గత అక్టోబర్ 21న మేడిగడ్డ బరాజ్ పియర్స్ కుంగితే.. దాని మరమ్మతును గాలికొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరిట కాలయాపన చేస్తుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే మండలంలో అనేక మంది లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వరి, మిర్చి పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గడంతో పొలాలకు సరిపడా సాగు నీళ్లు అందక కండ్లముందే ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అనేక గ్రామాల్లో సాగునీరు అందక పలువురు మధ్యలోనే మిర్చి పంటలను వదిలేస్తున్నారు. చేతికందాల్సిన పంట కండ్లెదుటే ఎండి పశువుల మేతగా మారడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. సాగునీళ్లు అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు.